రైతు సమస్యలపై

నేడు ఉరవకొండ నుంచి ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లాలోని రైతులు పండించిన మిరప, పత్తి, పప్పు శనగ, సీడ్ జొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. రైతులను ఆదుకోవాలని, గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉరవకొండ నుంచి పాదయాత్ర చేపడుతున్నారు. 7వ తేదీన ఉరవకొండలో పాదయాత్ర ప్రారంభమై 10వ తేదిన అనంతపురం కలెక్టరేట్ వద్ద ముగుస్తుందన్నారు. అక్కడే భారీ ధర్నా నిర్వహిస్తామన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ ముఖ్య అతిధులుగా హాజరై పాదయాత్ర ప్రారంభిస్తారని తెలిపారు. 10వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద నిర్వహించే ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ఆదాని హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణంతో....

రైతుల బతుకులు ఛిద్రం

ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యం

సిపిఎం నాయకుల ఎదుట బాధిత రైతుల ఆవేదన

దుమ్ముతో పేరుకుపోయిన చీనీచెట్టును పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, తదితరులు

ప్రజాశక్తి - తాడిమర్రి

శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి మండల పరిధిలోని దాడి తోట, పెద్దకోట్ల, చిల్ల కొండయ్య పల్లి గ్రామ సరిహద్దుల్లో నిర్మిస్తున్న అదాని హైడల్ పవర్ ప్రాజెక్ట్ కర్మాగారం రైతుల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. కర్మాగారం నిర్మాణం వల్ల వస్తున్న వాయు, శబ్ధ కాలుష్యం వల్ల చేతికొచ్చిన చీనీ పంటలు పనికి రాకుండాపోతున్నాయని, పెద్ద ఎత్తున చేస్తున్న బాస్టింగ్ వల్ల భూమిలో నీటిపొరలు బ్లాక్ అయి బోర్లలో నీరు రావటం లేదని బాధిత రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే మూకుమ్మడి ఆత్మహత్యలు తప్పవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదాని హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవటానికి సిపిఎం నాయకులు గురువారం తాడిమర్రి మండలంలో పర్యటించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాపల్లి పెద్దన్నతో పాటు స్థానిక నాయకులు గురువారం మండలంలోనిదాడి తోట, పెద్దకోట్ల, చిల్ల కొండయ్య పల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. బాధిత రైతులతో నాయకులు మాట్లాడారు. రైతుల చీనీ, అరటి పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా పలువురు రైతులు ఇబ్బందులను నాయకులకు వివరించారు. వందల ఎకరాల సాగు చేసిన అరటి, చీనీ తదితర పంటలను లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేశామని పంట చేతికొచ్చిన సమయంలో కర్మాగారం నిర్మాణ పనులో భాగంగా వస్తున్న దుమ్ము, ధూళి పంటలపై పడి దెబ్బతిన్నాయని బాధిత రైతులు అరవింద్ రెడ్డి కష్ణారెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పద్మావతి రఘునందన్ రెడ్డి తదితరులు నాయకుల వద్ద వాపోయారు. చీనీకాయలపై దుమ్ము పడటంతో పంట కొనడానికి వచ్చిన వ్యాపారులు వెనక్కు వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్మాగారంలో పెద్దఎత్తున రాత్రింబవళ్లు బాస్టింగ్ చేయడంతో ఆ శబ్దాలకు భూమి అదిరి నీటి పోరలు పూడుకుపోతున్నాయని, దీంతో బోరుబావుల్లో నీరు రావటం లేదని కన్నీళ్ల పర్యంతం అయ్యారు. 1.5 కిలోమీటర్ల పొడవుతో 220 అడుగుల లోతు లో నిర్మాణం చేపడుతున్న డ్యామ్ వల్లే మా బోరు బావులు ఎండిపోవడానికి కారణమైందని అంటున్నారు. గత 15 సంవత్సరాలుగా తమ బోర్లలో నీరు ఎప్పుడూ అడుగంటలేదని అన్నారు. తమ గోడుకు ఏ అధికారి పట్టించుకోవటం లేదని విమర్శించారు. పరిశీలనకు వచ్చిన రెవెన్యూ, హార్టికల్చర్, వ్యవసాయ శాఖ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ నివేదికను జిల్లా అధికారులకు పంపుతామని చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ కేవలం హైడల్ పవర్ ప్రాజెక్టు మాత్రమే కాకుండా మరేదో చేయడానికి కుట్ర పన్నారని రైతులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ గ్రామాల ప్రజలకు ఇక్కడ లేకుండా చేయడానికి పన్నాగం పన్నారని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల వచ్చే వాయు, శబ్ధ కాలుష్యంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లోని ప్రతి రైతుకు లక్షలాది రూపాయల నష్టం వాటిల్లుతోందని వాపోయారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తమకు ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు.

పట్టించుకోని అధికారులు : అదాని హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల తాము పడుతున్న ఇబ్బందులను అధికారులు పట్టించుకోవటం లేదని బాధిత రైతులు వాపోయారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు మహిళా రైతు లక్ష్మీదేవి చీనీతోటను పరిశీలించారు. చేతికొచ్చిన చీనీ పంటను కొనుగోలు చేయడానికి వ్యాపారులు ముందుకు రావటం లేదని బాధిత రైతు లక్ష్మీదేవి వాపోయారు. కర్మాగారంలో చేస్తున్న పనుల వల్ల వస్తున్న ధూళి, దుమ్ము తమ తోటలోని

కర్మాగారం పనుల వద్ద మట్టి దిబ్బలు

చీనీచెట్లకు అంటుకుందన్నారు. చీనీకాయల మీద దుమ్ము పేరుకుపోయిందన్నారు. దీంతో వ్యాపారులు తమ పంటను కొనుగోలు చేయడం లేదన్నారు. ఇది తమ ఒక్కరి పరిస్థితే కాదని గ్రామంలో పంటసాగు చేసిన రైతులందరూ ఇదే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాపోయారు. చీనీచెట్లకు అంటుకున్న మట్టిని తొలగించడానికి బట్టలు ఉతకడానికి ఉపయోగించే సర్ఫ్ పొడిని నీటిలో కలిపి పిచికారి చేస్తున్నామని అన్నారు. అలా చేసిన మరుసటి రోజే తిరిగి మట్టి వచ్చి పడుతోందని వాపోయారు. మరికొందరి రైతులు అరవింద్ రెడ్డి కష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పద్మావతి, రఘునందన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ కర్మాగారం ఏర్పాటు పనుల్లో భాగంగా పెద్ద పెద్ద మిషన్లతో కొండను పేల్చుతున్నారని చెప్పారు. ఉదయం 11 గంటలకే ఈ పేలుడు పనులు మొదలుపెడుతున్నారని దీంతో పేలుడుకు ఎగిరి పడే రాళ్లు ఎక్కడ తమ మీద పడతాయోనని కూలీలు కూడా పనులు రావటం లేదన్నారు. ఇదిలా ఉండగా పెద్ద పెద్ద మిషన్లతో చేపట్టిన ఈ పేలుళ్ల శబ్దానికి తమ బోరుబావుల్లో నీరు రావటం లేదని పలువురు రైతులు వాపోయారు. పేలుడు వల్ల ఏర్పడే శబ్దానికి భూమి పొరలు మూసుకుపోయి భూగర్భజలాలు తమ బోరుబావులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బాధలను వినే అధికారులే కరువయ్యారని వాపోయారు. తమకు జరిగిన అన్యాయంపై ఆందోళనకు దిగితే అధికారులు వచ్చి అదిగో చేస్తాం.. ఇదిగో చేస్తాం అంటూ మాటలు చెప్పి వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కర్మాగారం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కనుమరుగు అవడం ఖాయమని అన్నారు.

రైతుల సమస్యలు పట్టావా..?

జిల్లా కలెక్టర్ స్పందించాలి

లేకపోతే రైతులను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్

అదాని హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల తాడిమర్రి మండలంలోనిని దాడి తోట, పెద్దకోట్ల, చిల్ల కొండయ్య పల్లి తదితర గ్రామాల రైతులు పడుతున్న ఇబ్బందులను అధికారులు పట్టించుకోవటం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్ విమర్శించారు.ఈ మేరకు ఆయన రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, స్థానిక సిపిఎం నాయకులతో కలసి గురువారం మండలంలోని బాధిత రైతుల పొలాలను పరిశీలించారు. రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడి పరిస్థితి చూస్తే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు అదాని యాజమాన్యం కింద పనిచేస్తున్నట్టుగా ఉందని అన్నారు. ఎక్కువ భాగం అరటి, చీనీ రైతులు ఎక్కువగా నష్టపోతున్నారన్నారు. అలాగే చిల్ల కొండయ్య పల్లి గ్రామంలో బోరు బావులలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయన్నారు. ఇక్కడ పనులు నిబంధనల ప్రకారం జరగడం లేదన్న అనుమానం వ్యక్తమవుతోందన్నారు. కర్మాగారం నిర్మాణ పనుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దాదాపు 20 సంవత్సరాల దాకా ఆదాయం లభించే పంటలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలకు పరిష్కారం

దెబ్బతిన్న అరటిపంటను పరిశీలిస్తున్న నాయకులు

చూపాల్సిన బాధ్యత అధికారులు, పాలకులపై ఉందన్నారు. ఇక్కడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని చెప్పారు. అంతేకాకుండా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ దృష్టికి కూడా తీసుకెళతామన్నారు. ఈవిషయంపై పాలకులు, అధికారులు స్పందించకపోతే సిపిఎం బాధిత రైతుల పక్షాన నిలబడి ఉద్యమ పోరాటానికి సిద్ధమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్‌హెచ్, బాషా, ఆదినారాయణ, కదిరెప్ప, నాగార్జున, తాడిమర్రి మండల నాయకులు నారాయణ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో

9న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విలేకరుల సమావేశంలో పాల్గొన్న అనంత మహిళా వేదిక నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంత మహిళా వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదిన లలితకళాపరిషత్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేద్దామని అనంత మహిళా వేదిక నేతలు జి.పద్మజ, డాక్టర్ జి.హేమలత, వి.సావిత్రి, పి.లత తెలిపారు. గురువారం అనంత మహిళా వేదిక ఆధ్వర్యంలో లలతకళాపరిషత్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 9న మహిళా దినోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి 2 వేల మంది మహిళలు హాజరుకానున్నారని తెలిపారు. మహిళల్లో చైతన్యం పెంపొందించడానికి ఐక్యరాజ్య సమితి ప్రతి ఏడాది ఒక సందేశంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తోందని, వారి ఆదేశాలను అనుసరిస్తూ దేశ వ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతపురంలోని వివిధ రంగాల్లో పని చేస్తున్న 25 అసోసియేషన్లు సంయుక్తంగా అనంత మహిళా వేదికగా ఏర్పడి ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత, మహిళల హక్కులు, సమానత్వం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మొబైల్, డ్రగ్స్ బానిసత్వం వల్ల కలిగే దుష్పరిణామాలను తెలియజేసేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది వేలాది మంది మహిళలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఒంటరి మహిళలు, కుటుంబ పోషణకు కృషి చేస్తున్న మహిళలు, వితంతువులు, ఆటో, తోపుడుబండ్లు, జొమాటో, ఇలా వివిధ రంగాల్లో పని చేస్తున్న వారిని ప్రశంసిస్తూ, సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9వ తేదీన క్రిష్ణ కళామందిరం నుంచి లలితకళాపరిషత్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా చైతన్య కార్యక్రమాలతో పాటు మహిళలకు ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకకు అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్, మహిళా సామాజిక వేత్త దేవి ముఖ్య వక్తలుగా అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. మహిళలు, విద్యార్థినులు ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంత మహిళా వేదిక నాయకులు ఎన్.జయంతి, డాక్టర్ ఎంఎన్.బృంద, బి.సుశీల, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ టాపర్‌గా అనస్తీషియా పీజీ డాక్టర్ వి.వైష్ణవి

ప్రజాశక్తి-అనంతపురం

మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ అభినందన

విద్యార్థినిని అభినందిస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్

గత నెలలో జరిగిన డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పీజీ పరీక్షల్లో అనస్తీసియా విభాగానికి చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థిని డాక్టర్ వి.వైష్ణవి రాష్ట్రంలో అత్యధిక మార్కులు సాధించి యూనివర్సిటీ గోల్డ్ మెడల్‌కు ఎంపికయ్యారు. ఈమేరకు ఎన్టీఆర్ యూనివర్సిటీ స్నాతకోత్సవం రోజు గవర్నర్ ప్రతిభ కనబరిచిన వైద్యురాలికి బంగారు పతకం అందజేయనున్నట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. వైస్ ప్రిన్సిపాళు డాక్టర్ శంషాద్‌బేగం, డాక్టర్ షారోన్ సోనియా, మత్తుమందు విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కెఎల్.సుబ్రమణ్యం మాట్లాడుతూ తమ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మాణిక్యరావు, అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మోర్టాలిటీ రివ్యూ మీటింగ్స్ ప్రతివారం నిర్వహించడం ద్వారా పీజీ వైద్య విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారన్నారు. అనంతరం అనస్తీషియా విభాగం పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు వైష్ణవి, ఎస్ రామానుజన్, ఎం.మగేష్‌కుమార్, ఇ.శ్వేత, వి.రోహిణీదేవి, కె.లీల, మౌనికను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల అనస్తీసియా విభాగం ప్రొఫెసర్, అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధీర్, అనస్తీసియా వైద్యులు మధుసూదన్, శ్రీధర్, షెలియ డైనీ, తదితరులు పాల్గొన్నారు.

ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని

కడపలోనే కొనసాగించాలి

సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు, అంగన్వాడీలు

ఆంధ్ర ప్రగతి బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్‌ప్రసాద్, అంగనవాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సిఐటియ రాయలసీమ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని ఎపిజిబి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో మరో మూడు గ్రామీణ బ్యాంకుల్నీ విలీనం చేసి విలీలానంతరం బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయించడం బాధాకరమన్నారు. ఇదే చేస్తే వ్యతిరేకంగా నిరసనలు చేపడుతున్నామన్నారు. అంతేగాకుండా వెనుకబడిన రాయలసీమ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని కడపలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు రంగనాథ్, అంగనవాడీ యూనియన్ నాయకులు పాతక్క, తులసి, లక్ష్మీ, పద్మ, సిఐటియు నాయకులు ఆశోక్, ఇస్మాయిల్, బాషా పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వైసిపి ఎంపిటిసి బెదిరింపు

కార్యాలయ సిబ్బంది నిరసన

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్



ఎంపిడిఒ కొండన్నను బెదిరిస్తున్న ఎంపిటిసి అరుణకుమార్

మండల పరిధిలోని వద్రవన్నూరుకు చెందిన వైసిపి ఎంపిటిసి అరుణ్ కుమార్ తనను బెదిరించినట్లు ఎంపిడిఒ కొండన్న ఆరోపించారు. గురువారం స్థానిక విలేకరులతో ఎంపిడిఒ కొండన్న మాట్లాడుతూ ఉదయం కార్యాలయంలోని తన ఛాంబర్‌కు వచ్చిన ఎంపిటిసి అరుణ్‌కుమార్ సచివాలయంలో కంప్యూటర్లు పని చేయడం లేదని తన దృష్టికి తీసుకొచ్చాడన్నారు. సమస్య పరిష్కారానికై సంబంధిత విభాగంతో మాట్లాడానన్నారు. ఫిబ్రవరిలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసి అరుణ్ రభస చేసాడన్నారు. అప్పటినుంచి దురుద్దేశంతో వ్యక్తిగతంగా దూషించి, నీ అంతు చూస్తానంటూ బెదిరింపులకు దిగాడన్నారు. వ్యక్తిగతంగా దూషించడంతోపాటు, తన విధులకు ఆటంకం కలిగించేలా రెచ్చిపోయాడన్నారు. ఉద్యోగుల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా ప్రవర్తించాడని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరానన్నారు. కాగా ఎంపిడిఒపై దురుసు ప్రవర్తనను నిరసిస్తూ ఇఒఆర్‌డి మురళి, సీనియర్ అసిస్టెంట్ రవిచంద్ర ఆజాద్, జూనియర్ అసిస్టెంట్ మహేష్, ఆపరేటర్ కమలమ్మ, సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయాన్ని కాసేపు మూసేశారు. ఎంపిటిసితో క్షమాపణలు చెప్పిస్తామని ఫిర్యాదు చేయొద్దు అంటూ వైసిపి మండల కన్వీనర్ రామాంజితోపాటు వైసిపి నాయకులు ఎంపిడిఒను పోలీస్‌స్టేషన్‌లో బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై ఎంపిడిఒ కొండన్నను ఫోన్లో సంప్రదించగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే దగ్గుపాటి వినతి

ప్రజాశక్తి అనంతపురం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం సమీపంలో ఉన్న డంపింగ్ యార్డు తరలించేందుకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ అసెంబీల్లో తన వాణిని వినిపించారు. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో నగరానికి పెద్ద సమస్యగా మారిన డంపింగ్ యార్డు గురించి ప్రస్తావించారు. నగరంలో 4.90లక్షల జనాభా ఉండగా ప్రతిఏటా 2.5శాతం జనాభా పెరుగుతోందన్నారు. 50 డివిజన్లు, నాలుగు పంచాయతీలు ఉన్నాయన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ 20ఏళ్ల క్రితం నగర శివారులో ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం నగరం విస్తరించడం వలన డింపింగ్ పూర్తిగా కాలనీల్లో కలిసిపోయిందన్నారు. దీనివల్ల చుట్టుపక్కల కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉండటం వలన ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి కూడా తీసుకెళ్లామని, వచ్చే అక్టోబర్ 2 నాటికి డింపింగ్ యార్డును క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఈ డంపింగ్ యార్డును నగరానికి దూరంగా తరలించేందుకు నగరానికి సమీపంలో స్థలం కేటాయించాలన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి దీనిపై స్పందించి 50ఎకరాలు స్థలం కేచాయించి డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

'ఉపాధి' ఫీల్డ్ అసిస్టెంట్లు సస్పెన్షన్

ఒకరికి షోకాజు నోటీసు

ప్రజాశక్తి-అనంతపురం

ఉపాధి హామీ పథకం నిర్వహణలో అలసత్వం వహించిన ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేయడంతోపాటు మరో ఫీల్డ్ అసిస్టెంట్‌కు షోకాజు నోటీసులు జారీ చేస్తూ పీడీ సలీంబాషా గురువారం ఉత్వర్వులు జారీ చేశారు. సోషల్ ఆడిట్ టీం లైవ్ మస్టర్ వెరిఫికేషన్‌లో పలు సమస్యలు బహిర్గతం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పీడీ తెలిపారు. రాప్తాడు మండలం గొల్లపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ బ్రహ్మయ్య, ఆత్మకూరు మండలం రంగంపేట ఫీల్డ్ అసిస్టెంట్ సుశీలమ్మను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అలాగే ఆత్మకూరు పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సురేష్‌నాయుడుకు షోకాజ్ నోటీస్ అందజేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU
I.P.NO. 24 / 2019

Between:
C.Ramanjineyulu ...Petitioner
V/S
Pagadala Venkateswara Prasad & others ...Respondens

NOTICE TO R2 & R9

R2: G.Ravi Kumar S/o Not Known, Aged 42 Years, D.No:12-2-352, Ashok Nagar, Ananthapuramu.
R9: K.Obulappa S/o Not Known, Lakshmi Adds, Proprietor, D.No:6-719-C, Bellary Bypass Road, Ananthapuramu.

పై నెంబరు కేసులో పిటీషనర్‌ను ఇన్‌సాల్‌వెన్సీగా తీర్మానించమని పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున 2వ ప్రతివాది మరియు 9వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 18/03/2025వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
K.SIDDAIAH, B.MALLIKARJUNA REDDY,
Advocates, Ananthapuramu.
Cell No:9908656095.

IN THE COURT OF THE HON'BLE 3rd ADDL. JUNIOR CIVIL JUDGE:(Excise Court) ANANTHAPURAMU
O.S.NO. 326 / 2021

Between:
Suddula Leelavathi ...Plaintiff
AND
Veldurthi Venkata Narayana Reddy & 2 others ...Defendants

NOTICE TO DEFENDANT NO:1, 2 & 3

To,
D1: Veldurthi Venkata Narayana Reddy, S/o V.Peddi Reddy, Aged 53 Years, Hindu, R/o D.No:3-389, 3rd Road, Ananthapuramu.
D2: K.Vijaya Sree, W/o A.V.Sreedhar, Aged 56 Years, Hindu, D.No:2-383, 3rd Road, 4th Cross, Ananthapuramu.
D3: K.Indira Rani, W/o V.Sankar Sarma, Aged 54 Years, Hindu, R/o Gooty R.S, Gooty Mandal, Ananthapuramu District.

పై నెంబరు దావాలోని మొదటి, రెండవ మరియు మూడవ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టువారు 04/04/2025వ తేది నాడు వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల పై కేసు మీ పరోక్షము నందు తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
V.BHARADWAJA PADMANABHA TEJA,
Advocate, Ananthapuramu.
Cell No:9700713342.

In the Court of the Prl. District Judge: Ananthapuramu
E.P.No.725/2024 in O.S.No.56/2016

Between:
P.Lakshmi Narayana Reddy ...Petitioner/D.Hr
And
E.Govinda Reddy S/o Chinna Kullayappa, R/at Narasanayanakunta Village, Anantapuramu Rural Mandal. ...Respondant/J.Dr

వేలం ప్రకటన

అర్జీదారుడు తన డిక్రీ మొత్తము రాబట్టుకొను నిమిత్తం ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలంలో పాల్గొనదలచినవారు 20-03-2025వ తేది ఉ॥10.30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు:

Property Situated within A.Narayanapuramu Village Polam and Panchayat within SRD of Anantapuramu Rural and RD of Anantapuramu.

Item No:1
Govt.Dry Sy.No.1-1, Extent A.C: 7-10 H.S. 2.875
Item No:2
Govt.Dry Sy.No.1-2, Extent A.C: 5-70 H.S. 2.310
Item No:3
Govt.Dry Sy.No.57-1, Extent A.C: 4-75 H.S. 1.924

Amina Value:	D.Hr Value:
Item No:1 Rs.1,45,00,000/-	Rs.22,00,000/-
Item No:2 Rs.1,10,00,000/-	Rs.21,00,000/-
Item No:3 Rs. 98,00,000/-	Rs.15,00,000/-

(By Order of the Court)
హెచ్.రామసుబ్రమణ్యం, అడ్వకేటు
అనంతపురం.

IN THE COURT OF THE HON'BLE.DISTRICT JUDGE:ANANTHAPURAMU
I.A.No 1181/2024 in .A.S. No: /2025

Between:
M/s Dharithri Agro Farms Private Limited, Rep. by its Director, Ambati Chakravarthy, Tadigadapa, Vijayawada, ...Appellant/Plaintiff
And
Upender Singh ...Respondant/Defendant

Notice to The Respondant

To,
Upender Singh, S/o. Sarbjit Singh, aged about 50 years, R/o. Adhoyi Village (233), Barara Tehsil, Ambala District, Haryana-133205.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తము 21-03-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
D.SHYAM SUNDER, K.MOHAN RAO,
Advocates, Ananthapuram.
Cell; 9440258700.

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE, ANANTHAPURAMU
Transfer Cr. M.P.No:38/2024

Between:
Banavath Bhanu Prakash Naik ...Petitioner
V/S
C.Lavanya and others ...Respondants

Notice to The Respondant No:7,8,9,11 & 14

R7: N.Shasha Vali S/o Shaikshavali, R/at D.No:6/5/108, Ramanagar, 80 Ft Road, Ananthapuramu.
R8: T.Vijaya Madhavi W/o G.Siva Kumar,
R9: G.Siva Kumar S/o Mallikarjuna
Both are R/at D.No:6/2/448, Kovur Nagar, Ananthapuramu.
R11: Ramesh P.K. S/o K.V.Sivadasan, R/at D.No:28/3/377, Sarada Nagar, Ananthapuramu
R14: S.Sowjanya W/o Tanu Ganesh R/at Flat No:C2, 3rd Floor, P.R.Residency, Housing Bourd Colony, Ananthapuramu

పై నెంబరు కేసులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తము 10-03-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
B.VIJAYA KUMAR,
Advocate, Ananthapuram.

వేగంగా అభివృద్ధి చెందుతున్న కంప్యూటర్ సైన్స్

జెఎన్‌టియు విసి హెచ్.సుదర్శనరావు

మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి హెచ్.సుదర్శనరావు

ప్రజాశక్తి -అనంతపురం

కంప్యూటర్ సైన్స్ రంగం వేగంగా రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని జెఎన్‌టియు ఉపకులపతి హెచ్.సుదర్శనరావు అన్నారు. శుక్రవారం అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో, సాంకేతికత మన జీవితంలోని ప్రతి అంశాన్ని మారుస్తోందన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న కంప్యూటర్ సైన్స్ రంగం ముందుకు సాగడానికి నిరంతర అభ్యాసం, ఆవిష్కరణ, సహకారం అవసరమన్నారు. ఇసిఎస్ఐ స్టూడెంట్ చాప్టర్ విద్యార్థులు కొత్త సాంకేతిక పురోగతులను అన్వేషించడానికి, వారి నైపుణ్యాలను మెరుగు పరచడానికి, పరిశ్రమ నిపుణులతో నిమగ్నమవ్వడానికి ఒక ప్రవేశద్వారంగా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా స్టార్టప్ కల్చర్‌ను ప్రోత్సహించి, ఉద్యోగాల సృష్టికర్తగా మారాలనే సాంకేతికతను వినియోగించి కొత్త అవిష్కరణం చేసి, సమాజానికి దోహదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కె.మాధవి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కెఫ్ భారతి, సిఎస్ఐ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రాజశేఖర్, స్టూడెంట్ చాప్టర్ కోఆర్డినేటర్ సోమసేనారెడ్డి, విభాగాధిపతులు అజిత, ఎం.రామశేఖర్‌రెడ్డి, కళ్యాణ రాధ, జి.మయత, జరీనా, భువనవిజయ, తదితరులు పాల్గొన్నారు

విధుల్లో పారదర్శకత, అంకితభావం ముఖ్యం : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

పారదర్శకత, అంకితభావంతోపాటు క్రమశిక్షణ తప్పకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ పి.జగదీష్ సూచించారు. జిల్లాకు కేటాయించిన నూతన ప్రొబేషనరీ ఎస్ఐలు గురువారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ప్రజల్లోకి వెళ్లి ఏం చేయాలి, ఏం చేయకూడదు, ఎలా ఉండాలనే అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నీతి, నిజాయితీ, నిష్పక్షపాతంగా క్రమశిక్షణ, పారదర్శకత, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో టెక్నాలజీ ని ఉపయోగించి ఉత్తమ ఫలితాలను రాబట్టి ప్రజలకు మరింత సేవ చేసేలాగా చూడాలన్నారు. ఈక్రమంలో ఎదురయ్యే అనుమానాలను అనుభవజ్ఞులైన అదికారులను అడిగి తెలుసుకుని నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, ఆర్ఐలు మధు, రాముడు, ఎస్‌బి ఎస్ఐ వెంకటకృష్ణ, నూతన ప్రొబేషనరీ ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

రాయలసీమ రీజియన్ హోంగార్డుల ఇన్‌ఛార్జి కమాండెంట్ మహేష్‌కుమార్

కార్యక్రమంలో మాట్లాడుతున్న మహేష్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

విధుల్లో నైపుణ్యాలు మెరుగు పరుచుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాయలసీమ రీజియన్ హోంగార్డుల ఇన్‌ఛార్జి కమాండెంట్ ఎం.మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లాలోని హోంగార్డులకు పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండాలన్నారు. హోంగార్డుల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ముఖ్యంగా ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగ ఎపరుచుకోవాలన్నారు. అనంతరం దర్బార్ నిర్వహించి హోంగార్డుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మధు, ఆర్ఎస్ఐ జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణ మూర్తి డిమాండ్ చేశారు. కూలీల సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వతేదీన విజ యవాడలో నిర్వహించనున్న మహాధర్నాకు సంబ ంధించిన కరపత్రాలను గురువారం మండల కేంద్రం లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం జిల్లా ప్రజలకు వరం అన్నారు. అయితే ఈ చట్టాన్ని సమర్థవంత ంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూలీలకు సక్రమంగా వేతనాలు అందించాలని, అడిగిన వారందరికీ పనులు కల్పించాలని, పనులు చేసే చోట కనీస సౌకర్యాలు కల్పించాలని, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని, పనిముట్లు ఇవ్వా లని, సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలని, రోజుకూలి రూ.300 ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగలింగమయ్య, పుల్లయ్య, నాయకులు వెంకటేశ, సుంకన్న, నరసింహులు, హనుమంతు, సుంకయ్య, కిట్టయ్య, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

మతిభ్రమించి మాట్లాడుతున్న జగన్

జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్

ప్రజాశక్తి-అనంతపురం

గత ఎన్నికల్లో 'పవన్ స్ట్రోక్'కు తగలడంతో వైసిపి అధినేత జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ ఎద్దేవా చేశారు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌పై జగన్ చేసిన చేసిన వ్యాఖ్యలపై టిసి వరుణ్ స్పందిస్తూ ప్రజలు వైసిపికి ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పటికీ.. అలా ఇచ్చేందుకు శాసనసభ చట్టం అంగీకరించదన్న విషయం తెలిసినప్పటికీ జగన్ గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు. ఆయన తల కింద తపస్సు చేసిన ఈసారే కాదు.. రానున్న ఎన్నికల్లో కూడా ఆయనకు ప్రతిపక్ష హోదా దక్కదన్నారు. ఆవిర్భావ సభ అనంతరం పూర్తిస్థాయి దృష్టి పార్టీపై పెడతానని పవన్ కళ్యాణ్ చెప్పడంతో ఎక్కడ వైసిపి ఖాళీ అయిపోతుందో అన్న భయంతోనే జగన్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. మరోసారి ఇలాంటి చిల్లర వ్యాఖ్యలు చేస్తే జన సైనికుల ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

గుత్తి : ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేదని చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వాసగిరి మణికంఠ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ జైలుకి బెయిల్ కి మధ్య ఊగిసలాడుతున్నారన్నారు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని జగన్ ప్రజలకు న్యాయం చేస్తారన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ డిప్యూటీ సీఎంను విమర్శించే అర్హత లేదన్నారు. అసెంబ్లీలో జగన్ ప్రజల పక్షాన మాట్లాడాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల, పట్టణ అధ్యక్షులు పి.చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్, నాయకులు బోయగడ్డ బ్రహ్మయ్య, వెంకటపతి నాయుడు, గోరంట్ల నాగయ్య రాయల్, మిద్దె ఓబులేసు, రామాంజనేయులు పాల్గొన్నారు.

మోడల్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని శ్రీసాయి మహిళా డిగ్రీ కళాశాలలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కానిస్టేబుల్ మెయిన్స్, ఆర్ఆర్‌బి, గ్రూప్-డి ఉచిత మోడల్ పరీక్షలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు, కళాశాల డైరెక్టర్ రవికిరణ్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొందేందుకు శిక్షణ కోసం కోచింగ్ సెంటర్లకు, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారన్నారు. వారి ఇబ్బందులు గుర్తించి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానికంగా నిష్ణాతులైన అధ్యాపకులచే శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, గాదిలింగ, ఫరీద్, హరి, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను నివారించాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-అనంతపురం

వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యసేవలతో పాటు కాలానుగుణంగా వచ్చే వ్యాధులను నివారించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఇబి.దేవి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్ సమావేశ భవనంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, డయేరియా, కలరా, జాండీస్, టిబి, లెప్రసీ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇకపోతే వేసవి ప్రారంభం కావడంతో వడదెబ్బ తగలకుండా ప్రజలకు అప్రమత్తం చేయాలన్నారు. ఈ కారక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు, ప్రోగ్రాం అధికారి రవిశంకర్, డెమో త్యాగరాజ్, డిప్యూటీ ఎచ్ఇఒ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు అభివృద్ధిలో ఆప్కాస్ ఉద్యోగుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-అనంతపురం

జెఎన్‌టియు అభివృద్ధిలో ఆప్కాస్ ఉద్యోగుల పాత్ర చాల కీలకమని ఉపకులపతి హెచ్.సుదర్శనరావు అన్నారు. శుక్రవారం జెఎన్‌టియు పరిపాలన భవనంలోని ఆర్యభట్ ఆడిటోరియంలో యూనివర్సిటీలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించే ప్రతి ఉద్యోగికీ మంచి చేసేందుకు చూస్తామన్నారు. అదే క్రమంలో విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం యూనివర్సిటీలో పని చేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులు పలు సమస్యలపై విసికి వినతిపత్రం అందజేశారు. తర్వాత ఉద్యోగులు విసిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియు రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, అప్కాస్ ఉద్యోగ సంఘం అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓబుగారి శిరీష్‌రెడ్డి, సెక్రటరీ డి.వెంకటరాముడు, ట్రెజరర్ డి.రహరుల్లా, వైస్-ప్రెసిడెంట్ క్రిస్టయ్య, జాయింట్ సెక్రటరీ ఎ.సాయినాథ్, కన్వీనర్ జి.దివాకర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వెంకటరాముడు, మధుసూదన్‌రెడ్డి, పవన్‌కుమార్, రవిశంకర్, శశికళ, లక్ష్మీదేవి, సంజీవరెడ్డి, రేష్మాభాను, నగభాస్కరరావు, ప్రభాకర్‌నాయక్, కృష్ణప్రసాద్, మహమ్మద్ రఫీ, బాలక్రిష్ణ, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

బ్రహ్మసముద్రం : ఉద్యానవన రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని తాలూకా ఉద్యానవన అధికారి కృష్ణతేజ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ముఖ్యంగా మామిడి సాగు చేసిన రైతులు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. బోరాన్ లోపం ఉన్న తోటల్లో పూత బాగా వచ్చి ఫలదీకరణ సరిగ్గా జరగకపోవడం వల్ల పిందే కట్టు సరిగ్గా ఉండదన్నారు. కావున బోరాన్ లోపాన్ని సవరించడానికి, పిందెకట్టుపెంచడానికి పూ మొగ్గలు బైటకు రాక ముందు బోరాక్స్ పౌడర్ 2 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. కొత్త చిగురు వచ్చేటప్పుడు పూ మొగ్గలు పెరుగుదశలో ఉన్నపుడు 1.5 నుండి 2 గ్రా. జింకు సల్ఫేట్, 1.25 గ్రాముల బోరాన్ (20%) లీటర్ నీటికి కలిపి చెట్లు బాగా తడిచ్చేటట్లు పిచికారీ చేయాలన్నారు. వీటితోపాటు తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులకు అభినందన

ఉరవకొండ : నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ పొంది నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలరిషిప్ స్కీమ్‌కు ఎంపికైన విద్యార్థులు ఎన్.విఘ్నేష్, కె.అక్షయ్‌ను నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిభ ఉన్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వ నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ స్కీంకు అర్హత పరీక్షలో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలో విజయం సాధించడం అభినందనీయమన్నారు.

అమ్మ ఆసుపత్రి ప్రారంభం

హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

అమ్మ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

స్థానిక చంద్ర ఆసుపత్రి సమీపంలో నూతనంగా నిర్మించిన అమ్మ ఆసుపత్రి నూతన యాజమాన్యం సమక్షంలో గురువారం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, వైసిపి నాయకులు అనంత చంద్రారెడ్డి, నగర డిప్యూటీ మేయర్ కోవటం విజయభాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మనోరంజన్‌రెడ్డి, డాక్టర్ టి.శివజ్యోతికి అభినందనలు తెలిపారు. అనంతపురం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అమ్మ ఆసుపిత్రి అధినేత శివజ్యోతి మాట్లాడుతూ బిడ్డ, తల్లి సంరక్షణే లక్ష్యంగా గైనకాలజీ మరియు పీడియాట్రిక్ సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. గైనకాలజీ విభాగంలో పూర్తిస్థాయి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. పీడియాట్రిక్ విభాగంలో డాక్టర్ ఎం.దినకర్, డాక్టర్ సి.శంకర్‌నారాయణ, డాక్టర్ ఎస్.మౌలాలిబాషా అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది త్యాగరాజు, గంగాధర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చైతన్యవంతం కావాలి : ఐద్వా

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి-గుంతకల్లు

మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్నిరంగాల్లో చైతన్యవంతం కావాలని ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు జ్యోతి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిఐటియు కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. మహిళలు తమ రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. ఐద్వా పట్టణ కార్యదర్శి రంగమ్మ మాట్లాడుతూ సమాజంలో మహిళలు అణిచివేత, వేధింపులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయన్నారు. వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. పట్టణంలో టి.భారతి అనే అమ్మాయిని సొంత తండ్రి అయిన రామాంజనేయులు ఎవరినో ప్రేమించిందని పరువు హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టడం బాధాకరమన్నారు. ఇలాంటి పరువు హత్యలు దేశంలో, రాష్ట్రంలో వందల కొద్దీ జరుగుతున్న ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలం చెందాయన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను నివారించాలని, లేనిపక్షంలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా గాంధీ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జానకి, శంకరానందగిరి స్వామి కళాశాల లెక్చలర్ శశికళ, ఐద్వా పట్టణ నాయకులు షకీరా, జయమ్మ, సుగుణ, సరస్వతి, చిన్న లక్ష్మి, ఆదిలక్ష్మి, శిరీషా, వరలక్ష్మి, గోవిందమ్మ, భారతి భాయి, ఆదమ్మ, సరోజ, 25వ సచివాలయ మహిళా పోలీస్ రిజ్వానా, మహిళలు పాల్గొన్నారు.

గుత్తి : పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం ఇన్‌ఛార్జి సిడిపిఒ ఆగిశం నాగమణి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ డి.ఓబిలేసు, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ షేక్ రుకియా బేగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉత్తమ అంగన్వాడీ కార్యకర్తల దంపతులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ (1098) మాజీ కోఆర్డినేటర్ బాలాజీ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి, గౌరీ, రామలక్ష్మమ్మ, పుష్పావతి, సాహిదా బేగం, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరింకుకుని గురువారం మండలంలోని గజరాంపల్లి సమీపంలో ఉన్న వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ అధినేత్రి పెరుమాళ్ల మమతారెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి చేయూతనందించాలన్న ఉద్దేశంతోనే వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

'సీడ్స్' కళాశాల విద్యార్థుల ప్రతిభ

అనంతపురం సిటీ : డిఎంఎల్‌టి పరీక్షల్లో రాష్ట్రవ్యాప్త 2, 3, 4వ ర్యాంకులను మా సీడ్స్ కళాశాల విద్యార్థులు హాజీ మస్తాన్ వలి, జోగివీణ, షేక్ ఆసీఫ్‌లు కైవసం చేసుకవడంతోపాటు డిస్టెంక్షన్‌లో పాసైన నజీమా, సునీత, వంశీని కళాశాల కరస్పాండెంట్ రంగనాయకులు అభినందించారు. గతేడాది కూడా స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా, ఈసారి వరుసగా రెండు మూడు నాలుగుతోపాటు 15 మంది మాత్రమే రాష్ట్రస్థాయి డిస్టెంషన్‌లో పాస్ అవ్వగా ఆరుగురు విద్యార్థులు ఇదే కళాశాలకు చెందడం చాలా గర్వంగా ఉందన్నారు.

రాయదుర్గం మీదుగా ప్రత్యేక రైలు

రాయదుర్గం : హోలీ పండుగను పురస్కరించుకుని రాయదుర్గం మీదుగా మైసూరు దానాపూర్ మధ్య ప్రత్యేక రైలు నడపనున్నట్లు నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ ముఖ్య సమాచార అధికారి డాక్టర్ మంజునాథ్ కనమడి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైన్ నెంబర్ 06207 మార్చి 8, 15వ తేదీన శనివారం సాయంత్రం 4.30 గంటలకు బయలుదేరి మంగళవారం ఉదయం 10 గంటలకు దానాపూర్ చేరుతుందన్నారు. ట్రైన్ నెంబర్ 06208 బుధవారాల్లో 12, 19న తెల్లవారుజామున 1.45కు దానాపూర్ బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు మైసూరు చేరుతుందన్నారు. మార్గమధ్యంలో ఈ రైలు మైసూరు అనంతరం మండ్య, మద్దూరు, కెంగేరి, కేఎస్ఆర్ బెంగళూరు, యశ్వంత్‌పూర్, తుమకూరు, చిక్క జాజూరు, చిత్రదుర్గ, రాయదుర్గం, బళ్ళారి కంటోన్మెంట్, హొస్పేట, గదగ్, కొప్పల్, హుబ్బల్లి, బాదామి, బాగల్కోట్, విజయపుర, సోలాపూర్, అహ్మద్ నగర్, కోపర్గావ్, జబల్పూర్, ప్రయాజ్ రాజ్, మీర్జాపూర్, బక్సర్ మీదుగా దానాపూర్ చేరుకుంటుందన్నారు.. తిరుగు ప్రయాణంలో పై తెలిపిన మార్గంలోనే మైసూరు చేరుకుంటుందన్నారు. ఈ రైలులో ఏసి త్రీ టైర్, టూ టైర్ స్లీపర్, జనరల్ బోగీలు ఉంటాయన్నారు.

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

మంత్రి బిసికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

శింగనమల/నార్పల : ఆర్అండ్‌బి శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా శింగనమల మరవకొమ్మ రోడ్డును జాతీయ రహదారితో కలిపే విషయమై మంత్రితో చర్చించారు. అలాగే మరువకొమ్మ వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు. మరవకొమ్మ రోడ్డు మీద పై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కలిసి నియోజకవర్గ పరిధిలోని జంతులూరు సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ప్రభుత్వం తరపున అరకు కాఫీ స్టాల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే నియోజక వర్గంలోని ఎస్టీ ట్రైబల్స్‌కు సంబంధించిన పలు సమస్యలను వివరించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి విద్యుత్ సమస్యలను విన్నవించారు.

కామ్రేడ్ శేఖర్‌కు నివాళి

పుట్లూరు : సిపిఎంలో పని చేస్తూ అనారోగ్యంతో కన్నుమూసిన కామ్రేడ్ వల్లెపు వెంకట శేఖర్‌కు మండల సిపిఎం నాయకులు గురువారం నివాళు లర్పించారు. వెంకటశేఖర్ బుధవారం అనారోగ్యంతో ఆసుపత్రిలో కన్నుమూశారు. దీంతో గురువారం సిపిఎం మండల నాయకులు మండల కార్యదర్శి సూరి, సభ్యులు టి.పెద్దయ్య, బి.భాస్కర్‌రెడ్డి, రఘురామ్, తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి ఆత్మహత్య

ఆత్మకూరు : మండల కేంద్రంలో నివాసం ఉంటున్న ఎగ్గిడి లోకేష్ (20) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న లోకేష్‌కు తరచూ కడుపునొప్పి వస్తూ ఉండేది. ఈనేపథ్యంలో కడుపు నొప్పి తాళలేక తోటలోని షెడ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ దస్తగిరి తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

హత్యాయత్నం కుట్ర భగ్నం

రాయదుర్గం : జంట హత్యలకు సంబంధించిన కుట్ర కేసును రాయదుర్గం పోలీసులు భగ్నం చేశారు. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మారణాయుధాలు నగదు సెల్‌ఫోన్ వాహనం స్వాధీనం చేసుకున్నారు. రాయదుర్గం పోలీస్ ఇన్స్‌పెక్టర్ జయనాయక్ వివరించిన వివరాల మేరకు.. రాయదుర్గం మండలం పల్లె పల్లి గేటు వద్ద గురువారం ఇద్దరు వ్యక్తులను రాయదుర్గం మండలం మెచ్చిరి గ్రామానికి చెందిన మారుతి, కర్ణాటక రాష్ట్రం కెరే కొండాపుర గ్రామానికి చెందిన మురారి దామోదర్‌గౌడ్‌ను అరెస్టు చేసి నిందితుల నుంచి రూ.3లక్షల నగదు, సెల్‌ఫోన్లు, హత్యకు ఉపయోగించిన వేటకొడవళ్లు, కారును స్వాధీనం చేసుకున్నారు.

కర్ణాటక రాష్ట్రం రాంపుర ప్రాంతానికి చెందిన దామోదర్ గౌడ్ మధుసూదన్ గౌడ్లకు సుమారు 12 కోట్ల రూపాయలు విలువచేసే ఆస్తులు ఉన్నాయి. ఈ ఆస్తి విషయమై అన్నదమ్ములు ఇరువురి మధ్య కొంతకాలంగా విభేదాలు ఉన్నాయి. అన్న మధుసూదన్ గౌడ్ మరియు అతని కుమారుడు భార్గవ్‌లను హతమార్చితే వారి ఆస్తి తనకు దక్కుతుందని తమ్ముడు దామోదర్ గౌడ్ భావించి రాయదుర్గం మండలం మెచ్చిరి గ్రామానికి చెందిన మారుతితో 23 లక్షల సుపారికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. మారుతి గతంలో అదే గ్రామానికి చెందిన ఆదికేశవులు నాయుడు హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడు. హత్యకు ఒప్పందం కుదుర్చుకుని అడ్వాన్స్ రూ.3 లక్షలు, వేట కొడవళ్లు ఇవ్వడానికి పల్లేపల్లి గేటు వద్ద సుఫారీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండగా అందిన సమాచారం మేరకు ఎస్పీ, కళ్యాణదుర్గం డీఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ ఇన్స్‌పెక్టర్ జయ నాయక్ సిబ్బందితో వెళ్లి నిందితులను అదుపులో తీసుకుని హత్యాయత్నం కుట్ర భగ్నం చేసినట్లు తెలిపారు. రాయదుర్గం పోలీసుల కృషిని ఎస్పీ జగదీష్, డీఎస్పీ రవిబాబు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

గుత్తి : మండలంలోని కొత్తపేట గ్రామ శివారులో 67వ జాతీయ రహదారిపై బొలెరో వాహనాన్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో ఓ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా మేరకు.. నంద్యాల జిల్లా అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన బొలేరో డ్రైవర్ జనార్ధన్ లోడు వేసుకుని గుత్తికి వచ్చాడు. అన్‌లోడ్ చేసి బుధవారం అర్ధరాత్రి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా కొత్తపేట గ్రామ శివారులో గుత్తి వైపునకు వస్తున్న లారీ ఎదురుగా వేగంగా వచ్చి ఢీకొంది. ప్రమాదంలో బొలేరో తుక్కుతుక్కై అందులో ఇరుక్కొని డ్రైవర్ జనార్ధన్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి బొలేరోలో ఇరుక్కున్న డ్రైవర్‌ను బయటకు తీసి వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్సలకు అనంతపురానికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మట్కా నిర్వాహకులు అరెస్టు

తాడిపత్రి : తాడిపత్రి కేంద్రంగా మట్కా నిర్వహిస్తున్న వారిని అరెస్టు చేసి నగదును సీజ్ చేసినట్లు సిఐ సాయిప్రసాద్ తెలిపారు. ఈమేరకు గురువారం స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాహనాల పార్కింగ్ దగ్గరలో ఉన్న ఖాళీ స్థలంలో పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన నాగల మణికంఠ, కడప జిల్లా కొండాపురం మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన లింగుట్ల కొండమునాయుడు, పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌కు చెందిన దిగవపల్లి పుల్లయ్య, ఎ.సుబ్బరాయుడు, యల్లనూరు మండలం మల్లాగుండ్ల గ్రామానికి చెందిన చాకలి ఆదినారాయణ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద మట్కా నిర్వహిస్తుండగా అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.30వేలు స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పట్టపగలే చోరీ

రాయదుర్గం : పట్టణంలోని కోట మారమ్మ గుడి సమీపంలో ఎరుకల వీధిలో మంజునాథ ఇంట్లో గురువారం మధ్యాహ్నం పట్టపగలే చోరీ జరిగింది. మంజునాథ ఆటో నడుపుకుని జీవనం కొనసాగించేవాడు. అతని భార్య ఓ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తోంది. ఇంటికి తాళం వేసి ఇద్దరూ విధి నిర్వహణకు వెళ్లారు. అయితే మధ్యాహ్నం భోజన సమయానికి ఇంటికి వచ్చిన మంజునాథకు ఇంటి తలుపు తెరిచి ఉండటం గమనించాడు. లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. దీంతో ఓ డబ్బాలో పెట్టిన రూ.80వేలు చోరీ గురైనట్లు గమనించాడు. బీరువా తలుపు తెరిచేందుకు దొంగలు విఫలయత్నం చేసినట్టు తెలిసింది. ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వ్యాయామశాల ప్రారంభం

అనంతపురం రూరల్ : నగరంలోని రామ్‌నగర్ 80 అడుగుల రోడ్డు ఏర్పాటు చేసిన వ్యాయామ శాలను ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, తనయుడు అంబికా విక్షిత్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో ప్రతిఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి అన్నారు. అలాంటి వ్యాయామం చేసేందుకు అత్యాధునిక పరికరాలతో జిమ్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

హెడ్‌కానిస్టేబుల్‌కు ఉద్యోగోన్నతి

పుట్లూరు : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శామ్యూల్‌కు ఎఎస్‌ఐగా ఉద్యోగోన్నతి లభించింది. శామ్యూల్ రెండేళ్లుగా హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించారు. ఈనేపథ్యంలో ఎఎస్‌ఐగా ఉద్యోగోన్నతిపై డి.హీరేహాల్ మండలానికి బదిలీ అయ్యారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన 'టెన్త్' పరీక్ష పత్రాలు

పుట్లూరు : ఈనెలలో జరిగే పదవ తరగతి పరీక్షలకు సంబంధించి సెట్-1 ప్రశ్నపత్రాలు గురువారం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. దీంతో ఉపాధ్యాయులు భద్రపరిచారు. శుక్రవారం సెట్-2 పత్రాలు వస్తాయని సంబంధిత అధికారులు తెలిపారు.

నేడు జాబ్‌మేళా

నార్పల : మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదినారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నవభారత్ ఫర్టిలైజర్, బిగ్ సి, ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నట్లు తెలిపారు. కావున నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రీడా దుస్తులు పంపిణీ

పుట్లూరు : మండల పరిధిలోని కడవకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓబుళాపురానికి చెందిన గుత్తా వెంకటనాయుడు కుమారుడు శ్రీనివాస్‌నాయుడు గురువారం రూ.25వేల విలువజేసే క్రీడా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ వైస్‌ఛైర్మన్ ఎస్.సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం

ఆత్మకూరు : మహిళలు తమ ఇళ్లలో కోళ్లను పెంచుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని డిఆర్‌డిఎ వెలుగు కార్యాలయంలో ఎస్సీ కుటుంబాలకు ప్రభుత్వం సబ్సిడీపై అందించిన 55 యూనిట్ల కోళ్లను లబ్ధిదారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ మహిళలు ఆర్థికంగా రాణించేందుకు సిఎం చంద్రబాబు సబ్సిడీపై కోళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వెలుగు ప్రాజెక్ట్ అధికారిణి పద్మావతి, హిందూపురం అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన సాంబశివారెడ్డి

శింగనమల : తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కేంద్ర కార్యాలయంలో అధినేత వైఎస్ జగన్‌ను నియోజకవర్గ నాయకులు ఆలూరు సాంబ శివారెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించారు. పార్టీ బలోపేతం కోసం మరింత కష్టపడి పని చేయాలని జగన్ సూచించినట్లు సాంబశివారెడ్డి తెలిపారు.

నేడు వైజ్ఞానిక ప్రదర్శన

బెలుగుప్ప : మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం నుంచి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం కానున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.మారెన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున తల్లిదండ్రులు, మేధావులు ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు విద్యార్థులు తయారు చేసి ఏర్పాటు చేసిన నమూనాలను తిలకించి ప్రోత్సహించాలని కోరారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

ఉరవకొండ : ప్రతి విద్యార్థి కష్టపడి చదివి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సర్పంచు మల్లెల జగదీష్ పిలుపునిచ్చారు. గురువారం వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు సరస్వతి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల ఛైర్మన్ రామాంజనేయులు, హ్యూమన్ రైట్స్ కన్వీనర్ లాలూసాహెబ్, ఎస్సీ స్థాయి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు, సాయి ట్యుటోరియల్ డైరెక్టర్ రాము, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుంకం వసూలుకు వేలంపాట

గుత్తి : పురపాలక సంఘంలో దినసరి కూరగాయల మార్కెట్టు, బస్టాండ్, జంతువధ శాలలో సుంకం (రుసుం) వసూలు హక్కు కోసం గురువారం బహిరంగ వేలంపాట నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించగా దినసరి కూరగాయల మార్కెట్, బస్టాండ్‌లో సుంకం వసూలు చేసుకునే హక్కును ఎ.మహమ్మద్ రఫిక్ హెచ్చు పాట రూ.20,95 లక్షలు, గతంలో రూ.19 లక్షలు వేలంపాట జరిగింది. ఈ ఏడాది జంతు వధశాలలో వసూలు చేసుకొను హక్కుకు ఎస్.రహంతుల్లా రూ.29,50 వేలు వేలంపాట దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ పి.రాంబాబు, రెవెన్యూ అధికారి కమలాకర్ సతీష్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ షేక్షావలి, రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

పుట్లూరు : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు అనారోగ్యంతో మృతిచెందిన మండల కేంద్రానికి చెందిన వెంకట శేఖర్ కుటుంబానికి కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి (బాబు) గురువారం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోమటికుంట్ల రామచంద్ర, రాజ్‌కుమార్, నల్లప్ప, రమణ, వడ్డెర కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

బెలుగుప్ప : మండలంలోని కాలువపల్లి ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఇందుకు అవసరమైన ఆర్థిక నిధులు టీచర్ పాతిరెడ్డి, సిఐ చంద్రశేఖర్, పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులు, పూర్వ ప్రధానోపాధ్యాయుని కుమారుడు వనం సతీష్, ఎం.నాగరాజు, ప్రయివేట్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.రామకృష్ణ సమకూర్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.కృష్ణప్ప, గణిత ఉపాధ్యాయులు శివప్రసాద్, పూర్వ విద్యార్థులు ఆర్.నాగరాజు, సి.రాము, కె.పరమేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి ఎర్రిస్వామి, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు 757మంది గైర్హాజరు

అనంతపురం సిటీ : ఇంటర్ మొదటి సంవత్సరం బాటని పరీక్షకు గురువారం 757 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఎం.వెంకటరమణనాయక్ తెలిపారు. జనరల్ విద్యార్థులు 25369 మందికి 24612 మంది హాజరవగా.. ఒకేషనల్ విద్యార్థులు 2436 మందికి 2301 మంది హాజరై 135 మంది గైర్హాజరయ్యారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

యాడికి : మండలంలోని పలు ఎరువుల దుకాణాలను గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంకల్ప రిటైల్ స్టోర్‌లో కోర్టు ఉత్తర్వుల మేరకు నెల రోజులు ఎలాంటి ఎరువులకు సంబంధించిన అమ్మకాలు, కొనుగోలు చేయకూడదని ఉత్తర్వులు జారీ చేశారు. భాస్కర్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్‌షాపులో తనిఖీలు నిర్వహించి రూ.10వేల విలువైన బయో ఉత్పత్తులను సరైన ధృవపత్రాలు చూపించనందున నిలుపుదల ఉత్తర్వులు జారీచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ అధికారి రమేష్, డీలర్లు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

యాడికి : మండల కేంద్రంలోని శివ లక్ష్మీచెన్నకేశవస్వామి హుండీ ఆదాయాన్ని గ్రామ పెద్దలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ శివ లక్ష్మీ చెన్నకేశవస్వామి హుండీ ఆదాయం రూ.1.55లక్షలు, టెంకాయల వేలంపాట ద్వారా రూ.2,40,116 వచ్చినట్లు గ్రామపెద్దలు ఆలయ ఇఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమనాయుడు, మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, రవీంద్రారెడ్డి, సిఐ ఈరన్న, భద్రావతి రాజశేఖర్, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్, బంగారు బాల, తాండ్ర విక్రమ్, నీలకంఠ మద్దాల సుబ్రమణ్యం, ఆదినారాయణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిఆర్‌టి పద్ధతిలో డీఎస్సీ నియామకాలు చేపట్టాలి

ఆర్ఇఎఫ్ రాష్ట్ర నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

మాట్లాడుతున్న ఆర్ఇఎఫ్ రాష్ట్ర నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించే డీఎస్సీ నియామక పరీక్షలను టెట్ కమ్ టిఆర్‌టి పద్ధతిలో నిర్వహించాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్‌పిఎస్), ఆర్ఇఎఫ్ వ్యవస్థాపకులు పోతుల నాగరాజు, రాష్ట్ర కన్వీనర్ ఆర్.నారాయణనాయక్ కోరారు. గురువారం స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మొన్న జరిగిన టెట్ పరీక్షలు మాథ్స్, బయాలజీ లాంటి వివిధ సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత శాతం కనీసం 50 శాతం కూడా లేకపోవడం, ప్రశ్నపత్రాల తయారీలో బ్లూ ప్రింట్ కొంత అనుసరించకపోవడం, కొందరికి కొన్ని సబ్జెక్టులు సులభంగా, మరికొందరికి కష్టంగా పరీక్షలు ఉండడం వల్ల చాలా మంది ఉత్తీర్ణత సాధించలేక డీఎస్సీ సదవకాశాన్ని కోల్పోతున్నారన్నారు. కాబట్టి మరోసారి టెట్ కమ్ టిఆర్‌టి పద్ధతిలో డీఎస్సీ పరీక్షలను ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఇఎఫ్ నాయకులు జి.నాగభూషణం, మావిటి శ్రీరాములు, బి.రాజశేఖర్, మర్రిస్వామి, ఆర్.మల్లికార్జున, శివ రుద్రయ్యగౌడ్, కృష్ణ, ఎ.నాగభూషణం, టి.ఆదినారాయణ, టి.రాజారమేష్, రాఘవేంద్రరావు, మహేష్‌నాయక్, ఆర్.నాగేంద్ర, శివశంకర్, రవికుమార్, అనిల్‌కుమార్, సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-అనంతపురం

మాట్లాడుతున్న సమాచార హక్కు పరిరక్షణ సంఘం అధ్యక్షులు ఎ.వన్నూరప్ప

సమాచార హక్కు చట్టంపై గురువారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సంఘం అధ్యక్షులు ఎ.వన్నూరప్ప మాట్లాడుతూ సమాచారం అనేది ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కు అన్నారు. ఏదైనా ప్రభుత్వం పారదర్శకంగా, న్యాయంగా పని చేయాలంటే ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించాలన్న లక్ష్యంతో భారత ప్రభుత్వం 2005లో సమాచార హక్కు చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చిందన్నారు. దేశపౌరులు కోరిన సమాచారాన్ని సంబంధిత అధికారులు 30 రోజులలోపు ఇవ్వాలని చట్టంలో పొందుపరిచారన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ చట్టం గురించి తెలుసుకుని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం ఉపాధ్యక్షులు అంకే రామలింగమయ్య, నబిరసుల్, జిల్లా సంయుక్త కార్యదర్శి భానుప్రకాష్, కళాశాల ప్రిన్సిపల్ ఎన్.రామమూర్తి, కళాశాల అకాడమిక్ డీన్ రాయుడు పెయ్యాల, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలతో అధిక ఆదాయం

బుక్కరాయసముద్రం : ఉద్యాన పంటలు సాగు చేయడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని ఉద్యానవన శాస్త్రవేత్త సుబ్రమణ్యం సూచించారు. గురువారం మండలంలోని కె కె అగ్రహారం గ్రామంలో ఎస్సీ రైతులకు ఉద్యాన పంటల సాగుపై మెళకువలు అందజేశారు. అలాగే ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచు వసంతకుమార్, గ్రామ ఉద్యాన సిబ్బంది కావ్య, నరేష్, నేత్ర, రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

బుక్కరాయసముద్రం : మండలంలోని కొర్రపాడు ఎస్‌సి కాలనీలో ఉన్న అంగన్వాడీ సెంటర్‌లో గురువారం బాల్య వివాహాలు, లింగ వివక్షత, నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్య బోధకురాలు పర్వీన్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. ఎందుకంటే చిన్న వయస్సులోనే బాలికలు గర్భం దాల్చడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కావున వివాహ వయస్సు వచ్చిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఇందిరాప్రియదర్శిని, సిబ్బంది మోహన్‌బాబు, సూపర్ వైజర్ కేసవయ్య, ఆరోగ్య కార్యకర్త రాజేంద్రప్రసాద్, అంగన్వాడీ కార్యకర్త రమాదేవి, ఆశాలు పాల్గొన్నారు.

వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

రాయదుర్గం రూరల్ : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశువైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని జుంజురంపల్లిలో గురువారం 91 పశువులకు గాలికుంటు , 22 పెయ్యదూడలకు బ్రూ సెల్లా వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు వన్నూరుస్వామి, ఎహెచ్ఎ తాహిర్, కళ్యాణి, ప్రశాంత్, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణారెడ్డి, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

నాటుసారాపై అవగాహన

పామిడి : నవోదయం 2.0లో భాగంగా గురువారం మండలంలోని రామగిరి ఎగువ తండా, దిగువ తండా గ్రామాల్లో ప్రోహిబిషన్, ఎక్సైజ్ సిఐ ఇ.మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాటుసారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా నాటుసారా తయారీ, రవాణా అమ్మకాలకు విధించబడే శిక్షలపై కళాకారుల బృందంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.